# రెగ్యులర్ సర్వీసుగా ఆర్.టి.పి. సర్వీసు

1981-83 మధ్యకాలంలో షార్ట్ డ్యూటీ ఆపరేటర్స్‌గా జాయిన్ అయిన వారిని రెగ్యులర్ చేయించే దిశగా 1983 సం॥లో ట్రైనింగ్‌కు పంపించి, ఆర్.టి.పి. (రిజర్వుడ్ ట్రైన్డ్ పూల్) గా గుర్తింపు తీసుకొనివచ్చి, 1985-86 సం॥లలో రెగ్యులర్ ఆపరేటర్స్‌గా కేంద్రప్రభుత్వ ఉద్యోగము ఇప్పించిన యూనియన్ NFTE.

కాని వీరి షార్ట్ డ్యూటి / ఆర్.టి.పి. సర్వీసు పరిగణలోనికి తీసుకొని రెగ్యులర్ సర్వీసుకు కలపవలసి ఉన్నది. ఈ దిశగా ప్రయత్నములు చేసినప్పటికి సఫలీకృతము కాలేదు. కాని శ్రీ యస్. పొతురన్ (HR No. 198912529) పాలక్కాడ్ కోర్టును ఆశ్రయించడం ద్వారా ది. 9-7-2010 నుండి అతని యొక్క ఆర్.టి.పి. సర్వీసును అన్ని విధములుగా వర్తించే విధముగా తీర్పు ఇచ్చుట జరిగినది. తద్వారా అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్ కూడా ఇచ్చుట జరిగినది. దీనిని అనుసరించి ఆర్.టి.పి. ఆపరేటర్లకు అందరికి పాత సర్వీసు (అనగా షార్ట్ డ్యూటీ / ఆర్.టి.పి.) సర్వీసును లెక్కించి రెగ్యులర్ సర్వీసుకు కలపవలసి ఉన్నది.

ఆర్.టి.పి. ఆపరేటర్లను రెగ్యులర్ చేయించిన యూనియన్ NFTE . కావున వీరికి ఆర్.టి.పి./ షార్ట్ డ్యూటీ సర్వీసును కూడా రెగ్యులర్ సర్వీసుగా చేయించుటకు కృషి చేయును అని తెలియపరచుచున్నాము. కావున షార్ట్‌డ్యూటి / ఆర్.టి.పి. ఆపరేటర్లుగా పనిచేసిన వారందరు యూనియన్‌తో సంబంధం లేకుండా వివరములను ఈ క్రింది అడ్రస్‌కు మెయిల్ / పోస్టు ద్వారా పంపవలసినదిగా కోరుచున్నాము. ఆర్.టి.పి. సర్వీసును రెగ్యులర్ సర్వీసుగా చేయటమే కర్తవ్యంగా ముందుకు సాగుదాము అని తెలియపరచుచున్నాము.

ధన్యవాదములతో...

ఇట్లు
భవదీయుడు

(సి. హెచ్. చంద్రశేఖరరావు)
సర్కిల్ కార్యదర్శి

NFTE, AP సర్కిల్, BSNL భవన్, చుట్టుగుంట,
విజయవాడ - 520 004, సెల్ : 9441101999
E-mail : nfteap@gmail.com